www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -254 శుక్రవారం19 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# రెండేళ్ల మా పాలన ఆదరించారు

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి

- పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి
- రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు
- బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3-శాతం కూడా సీట్లు దక్కలేదు
- ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, **డిసెంబర్ 18ప్రజావినికిడి,**
మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృత మవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరి కీ ధన్యవాదాలు తెలిపారు. మిగతా 2లో...

# ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం.

## 29వ అంతర్జాతీయ గౌరవం



- ‘ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్’ను ప్రదానం చేసిన సుల్తాన్
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

న్యూఢిల్లీ, **డిసెంబర్ 18ప్రజావినికిడి,**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. ఒమన్ పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన ‘ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్’ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. మిగతా 2లో...



# ప్యాకేజ్డ్ ఫుడ్‌పై పిల్ కొట్టివేత..


## అది ధనికుల భయమన్న సుప్రీంకోర్టు

దేశంలో చాలామందికి కనీసం నీళ్లే దొరకవన్న ప్రధాన న్యాయమూర్తి

ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలు, తాగునీటిలో ఉండే క్యాన్సర్ కారక రసాయనాల పరిమితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలను అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది. మిగతా 2లో...

# ఆ102 ఎకరాల భూమి అటవీ శాఖదే


- సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు
- సాలార్ జంగ్ వారసుల వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం
- 20 ఏండ్ల భూ వివాదానికి సుప్రీం తెర
- ఫారెస్ట్ ఆఫీసర్ల అలసత్వంవల్లేనంటూ అసంతృప్తి
- ప్రభుత్వం ఆస్తుల పరిరక్షణ బాధ్యత ఆఫీసర్లదే
- రెండు నెలల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని సీఎస్‌కు ఆదేశం



# ‘బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్’

- సీఎం చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మక అవార్డు..
- అవార్డును ప్రకటించిన ప్రతిష్ఠాత్మక ఎకనమిక్ టైమ్స్ సంస్థ
- ఎక్స్ ద్వారా వెల్లడించిన మంత్రి లోకేశ్

న్యూఢిల్లీ,**డిసెంబర్ 18ప్రజావినికిడి,**
సీఎం చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. ప్రముఖ వాణిజ్య పత్రిక ‘ది ఎకనమిక్ టైమ్స్’ ఆయన్ను ‘బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్’ అవార్డుతో సత్కరించింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి మిగతా 2లో...




# ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ

## బిల్లుకు లోక్‌సభ ఆమోదం


- లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం
- వెల్‌లోకి దూసుకెళ్లి పప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన
- మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు
- గాంధీ ఆశయాలను ముందుకు : శివరాజ్‌సింగ్

న్యూఢిల్లీ, **డిసెంబర్ 18ప్రజావినికిడి,**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో ’వీబీ జీ రామ్ జీ’ పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుధీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం’ ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన ’వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్–గ్రామీణ్’ (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు మిగతా 2లో...



# నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం

- దమ్ముంటే కెసిఆర్ చర్చకు రావాలి
- అసెంబ్లీలో ఎప్పుడైనా చర్చిస్తాం
- మీడియా ముందుకు వచ్చినా వివరిస్తాం
- కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్





## ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే మనదే విజయం

- జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కండి
- భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలి
- సర్పంచ్ ఎన్నిక ల ఫలితాలతో వెయ్యి ఏనుగుల బలం
- యాదాద్రి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్

యాదాద్రి భువనగరి, **డిసెంబర్ 18ప్రజావినికిడి,**జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారుమిగతా 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం.

(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం.అంతకుముందు, ప్రధాని మోదీ, ఒమన్ సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (%జజ్మూూ%) కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు.భారత్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ 'మైత్రీ పర్వ్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే, ఇండియా-ఒమన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని, ఒమన్ వ్యాపారవేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

# ప్యాకేజ్డ్ ఫుడ్‌పై పిల్ కొట్టివేత..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఇది 'పట్టణ ధనికుల భయం' అంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, ఫుడ్ ప్యాకేజింగ్ నుంచి వెలువడే యాంటిమోనీ, డీఈహెచ్‌పీ వంటి రసాయనాలపై భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (%ఖీూూా×%) నిర్దేశించిన నిబంధనలను పిటిషన్‌లో సవాలు చేశారు. వాటి స్థానంలో డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలను అనుసరించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.విచారణ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. దేశంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని పిటిషనర్‌కు సూచించారు. "దేశంలో చాలా ప్రాంతాల్లో ప్రజలకు కనీసం తాగడానికి నీళ్లే దొరకడం లేదు. గాంధీజీ భారతదేశానికి వచ్చినప్పుడు పేద ప్రాంతాల్లో పర్యటించారు. ముందు పిటిషనర్‌ను అలాంటి ప్రాంతాలకు వెళ్లమనండి, అప్పుడు అసలు భారతదేశం అంటే ఏంటో ఆయనకు తెలుస్తుంది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్దేశించిన ప్రమాణాలు చట్టవిరుద్ధమని, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006లోని సెక్షన్ 18 ప్రకారం అంతర్జాతీయ నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ వాదించారు. యాంటిమోనీ, డీఈహెచ్‌పీ రసాయనాల వల్ల క్యాన్సర్ ముప్పుతో పాటు పురుషుల్లో పునరుత్పత్తి వ్యవస్థపై ప్రభావం పడుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కొత్త ప్రమాణాలను రూపొందించే వరకు డబ్ల్యూహెచ్‌ఓ నిబంధనలను పాటించాలని, ఈ రసాయనాల వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కూడా కోరారు. అయితే, ఈ వాదనలను తోసిపుచ్చిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

# ఏపీలో ఐదు జిల్లాలకు ఇంఛార్జ్ ఐఏఎస్‌లు

**డిసెంబర్ 18ప్రజావినికిడి,**

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా స్థాయి పాలనను మరింత పటిష్ఠం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ లక్ష్యాల అమలును వేగవంతం చేసే ఉద్దేశంతో ఐదు జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను ఇంఛార్జ్‌లుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**నియమితులైన అధికారుల వివరాలు:**

తూర్పు గోదావరి జిల్లా ఇంఛార్జ్‌గా జి. వీరపాండియన్,కాకినాడ జిల్లా ఇంఛార్జ్‌గా ప్రసన్న వెంకటేశ్
బాపట్ల జిల్లా ఇంఛార్జ్‌గా మల్లికార్జున్‌శ్రీ సత్యసాయి జిల్లా ఇంఛార్జ్‌గా గంధం చంద్రుడు
నంద్యాల జిల్లా ఇంఛార్జ్‌గా సీహెచ్ శ్రీధర్ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను క్షేత్రస్థాయిలో వేగంగా, సమర్థవంతంగా అమలు చేయడమే ఈ నియామకాల ముఖ్య ఉద్దేశమని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ అధికారులు తమకు కేటాయించిన జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం సాధించడం, ప్రజా సేవల పనితీరును మెరుగుపరచడం వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తారు.ఈ నియామకాల ద్వారా జిల్లాల పరిపాలన మరింత క్రియాశీలంగా మారుతుందని, ప్రభుత్వ విధానాలు ప్రజలకు సకాలంలో చేరతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది

# 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్'

**(మొదటి పేజీ తరువాయి)**నారా లోకేశ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు.ఈ అవార్డు రావడంపై లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "ఇది మా కుటుంబానికే కాకుండా ఆంధ్రప్రదేశ్‌కు కూడా గర్వకారణమైన క్షణం. భారత సంస్కరణల ప్రయాణాన్ని ఇంత స్పష్టత, ధైర్యం, స్థిరత్వంతో ముందుకు నడిపించిన నాయకులు కొందరే ఉంటారు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు సంస్కరణలు, పాలనా వేగంపై ఉన్న నమ్మకానికి ఈ అవార్డు ఒక నిదర్శనమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. చంద్రబాబు దార్శనికతకు, ఆయన అమలు చేసిన సంస్కరణలకు జాతీయ స్థాయిలో లభించిన ముఖ్యమైన గుర్తింపుగా ఈ పురస్కారాన్ని పలువురు అభివర్ణిస్తున్నారు.

# ఆ102 ఎకరాల భూమి అటవీ శాఖదే

**సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు**

**సాలార్ జంగ్ వారసుల వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం**

**20 ఏండ్ల భూ వివాదానికి సుప్రీం తెర**

**ఫారెస్ట్ ఆఫీసర్ల అలసత్వంవల్లేనంటూ అసంతృప్తి**

**ప్రభుత్వం ఆస్తుల పరిరక్షణ బాధ్యత ఆఫీసర్లదే**

**రెండు నెలల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని సీఎస్‌కు ఆదేశం**



న్యూఢిల్లీ, **డిసెంబర్ 18ప్రజావినికిడి,**

రంగారెడ్డి జిల్లాలోని గుర్రంగూడ ఫారెస్ట్ బ్లాక్‌లో ఉన్న దాదాపు రూ.15 వేల కోట్ల విలువ చేసే 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీ శాఖదే అని సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఆ భూమి ప్రయివేటు ఆస్తి (అరాజీ- మక్తా) కాదని, అది పూర్తిగా ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పింది. ఈ భూమి వ్యవహారంలో సాలార్‌జంగ్ వారసులు చేస్తున్న వాదననూ తోసిపుచ్చింది. అలాగే గతంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్, జిల్లా కోర్టు, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులను కొట్టివేసింది. ఈ మేరకు గురువారం జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మొత్తం 47 పేజీల తీర్పును వెలువరించింది.రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ కలాన్ గ్రామంలోని సర్వే నం. 201/1లో ఉన్న 102 ఎకరాల భూమిపై మీర్ జాఫర్ అలీ ఖాన్ (సాలార్‌జంగ్-3 వారసులు) తదితరులు ఈ భూములు తమవే అని క్లెయిమ్ చేసుకుంటూ వస్తున్నారు. దీనిపై తెలంగాణ సర్కార్ ఏప్రిల్ 20, 2023లో సుప్రీంకోర్టులో సివిల్ అప్పీల్‌కు వెళ్లింది. కాగా%ెౌ% గత రెండున్నర ఏండ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతోంది. ఈ సందర్భంగా%ెౌ% 1832 నాటి కొనుగోలు పత్రాల ఆధారంగా ఇది తమ స్వార్జిత ఆస్తి అని, జాగిర్ల రద్దు చట్టం దీనికి వర్తించదని ప్రతివాదులు కోర్టుకు దృష్టికి తీసుకెళ్లారు. అయితే 2014లో ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ వీరి వాదనతో ఏకీభవిస్తూ, ఈ భూమిని అటవీ నోటిఫికేషన్ నుంచి మినహాయించాలని ఆదేశించారు. దీనిని జిల్లా కోర్టు, హైకోర్టు కూడా సమర్థించాయి. కాగా%ెౌ% అన్ని వైపుల వాదనలు విన్న ధర్మాసనం%ెౌ% జాగీర్ల రద్దుతోనే ఆ భూములన్నీ సర్కారు పరమయ్యాయని తీర్పును వెలువరించింది.

# ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే మనదే విజయం



(మొదటి పేజీ తరువాయి)

. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే ప్లేటులో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బీ-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేడని భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు.------

# ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ

**(మొదటి పేజీ తరువాయి)**

పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై
చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్ఆర్‌జిఎ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు.అనంతరం సభను వాయిదా వేశారు.

# రెండేళ్ల మా పాలన ఆదరించారు

**(మొదటి పేజీ తరువాయి)**

జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. ÷ఖఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమితి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు.

# నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం

**దమ్ముంటే కెసిఆర్ చర్చకు రావాలి -**

**అసెంబ్లీలో ఎప్పుడైనా చర్చిస్తాం**

**మీడియా ముందుకు వచ్చినా వివరిస్తాం -**

**కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్**

హైదరాబాద్,, **డిసెంబర్ 18ప్రజావినికిడి,**నదీజలాల విషయంలో ద్రోహం చేసిందెవరో మీడియా ముందకు వస్తే నిజాలు వెల్లడిస్తానని సిఎం రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫార్ములా ఈ రేస్ కేసుపైనా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందన్నారు. అరవింద్ కుమార్‌కు సంబంధించి అనుమతి రావాల్సి ఉందన్నారు. డీవోపీటీ నుంచి అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. మెస్సీ ఈవెంట్ పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం అని సీఎం మరోమారు స్పష్టం చేశారు. మెస్సీ ఈవెంట్‌కు తాను గెస్ట్ మాత్రమేనని చెప్పారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం · తెలుగు దినపత్రిక
శుక్రవారం19 డిసెంబర్ 2025



# చెట్ల కొమ్మల తొలగింపు

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
అంబర్ పెట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో మజీద్ ఎదురుగా ఉన్నటువంటి చెట్టుకొమ్మలు ప్రమాదకరంగా ఉండడంతో స్థానికులు కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకు వచ్చారు.ఈ మేరకు వెంటనేస్పందించిన కార్పొరేటర్ సంబంధిత ఆర్టికల్చర్ సిబ్బందిని పిలిపించి ప్రమాదకరంగా ఉన్నటువంటి చెట్ల కొమ్మలను తొలగింప జేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు,స్థానిక బస్తీ ప్రజలు ఆఫీస్ పటేల్, యూసఫ్,నయీమ్, సమీ,కాసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాల ఆవరణలో 47 మొక్కలు నాటిన రవి కుమార్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ రవి కుమార్ జన్మదిన సందర్బంగా గురువారం స్థానిక శ్రీకాశి ఫీఠం వేదపాఠశాల కిషన్ నగర్ రోడ్ నందు విద్యార్థులకు అన్నప్రసాద వితరణ మరియు వేదపాఠశాల ఆవరణలో 47 మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం లో రిజియన్ చైర్మెన్ లయన్ ఏ.మనోహర్ రెడ్డి,జోన్ చైర్మన్ బి.రాజు,క్లబ్ లయన్స్ అశోక్,లయన్ రాజేష్, లయన్ మిత్రులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ 120 చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేద ప్రజలు ఉంటున్నటువంటి కాలనీలలో ఈ ఉచిత వైద్య సేవలు మరింత వేగవంతం చేయడం జరుగుతుంది వైద్యంతో పాటు కాలనీలలో నెలకొన్నటువంటి సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వైద్యంతో పాటు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు నెరవేర్చడమే తన లక్ష్యమని తెలియజేశారు.
మమత హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎఆర్ సాదు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్,సైద్ భాయ్, మొహమ్మద్ కాసిం, మోసిన్ మహిళా కాంగ్రెస్ నాయకులు ఫాతిమా రచ్చ నాయక్ శ్రీశైలం యాదవ్ కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రతినిత్యం ప్రజా సేవలో బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** 132 – జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

# రాజకీయాల్లో మార్పు రావాలి..

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు..**
**పెదవి దాటితే పృథ్వి దాటుతుంది..**
**ఎన్నికల విధానం మారాలి..**
**డబ్బు,మద్యం, ఇతర ప్రలోభాలు సమాజానికి మంచివి కావు..**
**చట్టసభల్లో ప్రమాణం చేసి భావ కాలుష్యం సృష్టిస్తున్నారు.**
**ఎమ్మెల్సీ వ్యవహారాన్ని కూడా తప్పు పట్టిన మాజీ ఎమ్మెల్యే బక్కని**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పెదవి దాటితే పృథ్వి దాటుతుందని సామెత..అందుకే ఆచితూచి మాట్లాడటం అందరికీ మంచిది! అప్పుడే మాట కూడా మనకి అలంకారమవుతుందనీ రాజకీయాల్లో వృథా మాటల వల్ల ప్రయోజనం లేదని ప్రజలు గమనిస్తుంటారని తెలంగాణ టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ మూడు దశల ఎన్నికలు ముగిసిన అనంతరం ఆయన మీడియాతో గురువారం చిట్ చాట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.మాట్లాడే శక్తి మానవులకు మాత్రమే ఉంది,కాబట్టి ఈ శక్తిని మంచికి ఉపయోగించాలనీ ఎన్నికల సందర్బంగా ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు చేసే మాటలు ప్రసంగాలు రెచ్చగొట్టే ధోరణలు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తాయని బక్కని అభిప్రాయం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఎంతోమంది ప్రజాప్రతినిధులు
భారత రాజ్యాంగాన్ని విశ్వసిస్తామని,దేశ సార్వభౌమత్వం, సమగ్రతను కాపాడుతామని, అలాగే తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తామని చేసే ప్రతిజ్ఞ లేదా ధృవీకరణ తర్వాత ప్రజాక్షేత్రంలోకి వచ్చాక వారి పరిస్థితి భిన్నంగా ఉంటుందని బక్కని స్పష్టం చేశారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కూడా చేసిన వ్యాఖ్యలు తాను గమనించానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.రాజకీయంగా మాట్లాడేటప్పుడు ఎదుటి వ్యక్తులు ఏ హోదాలో ఉన్నారు. తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే శంకర్,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఇంకా తదితర పోలీసు అధికారిని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వారి పట్ల మాట్లాడిన మాటలు రాజ్యాంగ విరుద్ధమనీ ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఇలాంటి మాటలను ప్రజాస్వామ్యంలో ప్రజలు హర్షించారని ఆయన అన్నారు. రాజకీయాల్లో రెచ్చగొట్టే ప్రసంగాలు మాటలు కొంతమందికి అర్షద్వానాలు పలకవచ్చని కానీ మెజార్టీ ప్రజలు మాత్రం ఇలాంటి వాటిని హర్షించారని ఆయన హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాజకీయాల్లో భాషా పరంగా అనేక మార్పులు వచ్చాయని ఎన్నో వ్యాఖ్యలు ముఖ్య మంత్రి నుండి ఎమ్మెల్యే వరకు ఇతర నాయకులు విచ్చలవిడిగా నోటికి అదుపు లేకుండా దురుసుగా మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే పక్కనే ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎందుకోసం అగచాట్లు .?

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా చాలా ప్రాంతాల్లో డబ్బు మద్యం ఏరులై పారిందని ఇవన్నీ ఎవరికోసమని అప్పులు సప్పులు చేసి ఆస్తులు కుదువ పెట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా గ్రామపంచాయతీలో విచ్చలవిడిగా డబ్బు పంపకాలు నగదు మద్యం ఇతర వస్తువులు ఇచ్చి ప్రలోభ పెట్టి ఓట్లు వేయించుకోవడం సరైన పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దఫా జరిగిన ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో గెలుపే ధ్యేయంగా చాలామంది లక్షలాది రూపాయలు పంపకాలు జరిపారని ఎన్నికల్లో పెట్టిన డబ్బులు మళ్ళీ ఎలా రాబట్టుకుంటారో అందరికీ తెలుసని ఇది సిగ్గుచేటని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా పతనమయ్యాయని బక్కని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో సమాజంలో మార్పు రావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని లేకపోతే నిజాయితీగా సేవ చేసుకునేవారు డబ్బులు లేని వారు ఎన్నికలకు భయపడి దూరంగా మిగిలిపోతారని సమాజం తద్వారా భ్రష్టు పట్టిపోతుందని బక్కని స్పష్టం చేశారు. ఈ చిట్ చాట్ లో సీనియర్ నాయకులు తోకల దామోదర్ రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ తక్కళ్ళపల్లి రాజేందర్ సేవలు మరువలేనివి

## టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరీబాయి గణేష్, మైల సైదులు

## జర్నలిస్ట్ తక్కళ్ళపల్లి రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించిన టిడబ్ల్యూజెఎఫ్





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తలకొండ పల్లి మండల సీనియర్ జర్నలిస్టు కీర్తిశేషులు తక్కళ్ళపల్లి రాజేందర్ కుటుంబాన్ని గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తక్కళ్ళపల్లి రాజేందర్ స్వగృహానికి వెళ్ళిన టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ శేరీబాయి,మైల సైదులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ,జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి,షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, తలకొండపల్లి జర్నలిస్టులు శంకర్, తిరుపతయ్య,శ్రీను, అమన్ గల్ విలేకరి శేఖర్ తదితరులు రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తండ్రి కృష్ణయ్య,రాజేందర్ సతీమణి రమాదేవి, కూతురు జెస్సికా, కుమారులను వారు పరామర్శించారు. రాజేందర్ జర్నలిస్టు వృత్తిలో ఎంతో మెరుగైన పాత్ర పోషించారని ఈ సందర్భంగా ఆయన సేవలను టిడబ్ల్యూజేఎఫ్ కొనియాడింది. రాజేందర్ తెలంగాణ ఉద్యమంలో కూడా కీలక భూమిక నిర్వహించారని, కల్వకుర్తి నియోజకవర్గంలో అనేకమందికి తలలో నాలుకలా వ్యవహరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజేందర్ కుటుంబానికి టిడబ్ల్యూజేఎఫ్ సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు.విద్య,వైద్య తదితర విషయాలలో అతని కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుకు రావాల్సిన ప్రభుత్వం సంక్షేమ నిధి తదితర విషయాలలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు కూడా యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు. ఎంతోమంది నాయకులతో ప్రజాప్రతినిధులతో రాజేందర్ కలిసి పనిచేసిన సందర్భాలు ఉన్నాయని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా అత్యంత సన్నిహితంగా ఉండేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజేందర్ కుటుంబానికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ తరఫున చెక్ ను అందజేశారు.

# సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సిద్ధికి పోరాడాలి

## :పల్లా వెంకటరెడ్డి పిలుపు



**ప్రజావినికిడి,(శంషాబాద్):**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అమరజీవి,సిపిఐ లోఅగ్రనాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మహా విప్లవ నేత అని, ఆయన ఆశయ స్ఫూర్తితో ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పోరాడాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ శతవార్షికోత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న సురవరం సుధాకర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్లా వెంకటరెడ్డి మాట్లాడారు. క్రీడాకారులు,పార్టీ నాయకులను ఉద్దేశించి ఆయన అన్నారు.క్రీడలు మానసిక ఉత్తేజం, దేహ దారుఢ్యాన్ని పెంచుతాయి.మండల కేంద్రంలో ఒక స్టేడియం నిర్మిస్తే గ్రామీణ యువత-యువకులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుంది. ప్రపంచ దేశాలు అద్భుత స్టేడియాలు నిర్మించి క్రీడలను ప్రోత్సహిస్తుంటే..మన ప్రభుత్వాలు మాత్రం క్రీడాకారులకు మొండిచేయి చూపడం బాధాకరం అని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.ఎమ్మెల్సీ నెలికంటి సత్యం మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా పార్టీ నాయకత్వం క్రికెట్ పోటీలు నిర్వహించి యువతను క్రీడల వైపు మళ్లించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఫైనల్ మ్యాచ్‌లో పర్వతాలు సూపర్ కింగ్స్,ఆల్ఫాతి రాయల్ కార్ సిసి జట్లు తలపడగా%ొ% పర్వతాలు సూపర్ కింగ్స్ ఛాంపియన్‌గా నిలిచింది.విజేతలకు మొదటి ట్రోఫీని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పాలమాకుల జంగయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి పర్వతాలు,కే రామస్వామి, టి.రామకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు,లింగం భారతరాజు, నరసింహ,ఆర్ యాదగిరి,ఎం ఏ రియాజ్,కే నరసింహారెడ్డి, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి,శేర్లింగంపల్లి మండల కార్యదర్శి కె చందు యాదవ్, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల,క్రికెట్ నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ గౌడ్, రాజేందర్ గౌడ్,ఎండి ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమే గెలిచింది..

## నేషనల్ హెరాల్డ్ కేసుపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నేషనల్ హెరాల్డ్ కేసులో తమ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జిషీటును దిల్లీ కోర్టు పరిగణనలోకి తీసుకోకపోవడం భారత జనతా పార్టీకి చెంపపెట్టు అని షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా,రాహుల్లకు మంగళవారం ఊరట లభించడంతో..కాంగ్రెస్ దేశవ్యాప్తంగా భాజపా కార్యాలయాల ఎదుట బుధవారం నిరసనలు చేపట్టింది.ప్రతీకార రాజకీయాల కోసం దర్యాప్తు సంస్థలను మోదీ సర్కారు వాడుకుంటోందని ఆరోపించారు.దాని తీరుపై పార్లమెంటు లోపల,వెలుపల పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహ రెడ్డి,కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, శంషాబాద్ మండల అధ్యక్షుడు నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్,షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,జంగా నర్సింహులు,సుదర్శన్ గౌడ్,గూడ వీరేష్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నేతలు జితేందర్ రెడ్డి,నర్సప్ప గూడ కృష్ణ,శివ,మల్లేష్,దయానంద్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్‌లో సీసీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(హయత్ నగర్):ప్రతినిధి**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం రోజు హనుమాన్ నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.పనుల నాణ్యత,వేగం, పనితీరును అధికారులుతో సమీక్షించి, అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు.ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ,కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, రోడ్ పనులను త్వరగా అలాగే ఉత్తమ నాణ్యతతో పూర్తి చేయడం మా లక్ష్యం అని తెలిపారు.అలాగే డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న ఇతర అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు.ఈ పరిశీలన కార్యక్రమంలో డి ఈ దామోదర్,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ విజ్ఞాన్ కళాశాల విద్యార్థులకు

## ప్రో.జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో అగ్రికల్చర్ ప్రాక్టికల్స్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని విజ్ఞాన్ కళాశాలలో ఇంటర్ మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న 50 మంది బైపీసీ విద్యార్థులకు అగ్రికల్చర్‌పై ప్రాక్టికల్ అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంకు విద్యా పర్యటన నిర్వహించారు.

ఈ పర్యటన కళాశాల ప్రిన్సిపల్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, బోటనీ లెక్చరర్ పుల్లన్న చారి ఆధ్వర్యంలో జరిగింది. యూనివర్సిటీలో జరుగుతున్న వివిధ వ్యవసాయ ప్రయోగాలు,పంటల అభివృద్ధి విధానాలు,ఆధునిక సాగు పద్ధతులను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు.

అక్కడి అగ్రికల్చర్ ప్రొఫెసర్లు విత్తనాల అభివృద్ధి,నేల పరీక్షలు,టిష్యూ కల్చర్,తెగుళ్ల నియంత్రణ వంటి అంశాలపై సులభంగా వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే అగ్రికల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న విద్యా కోర్సులు, భవిష్యత్ కెరీర్ అవకాశాలు గురించి కూడా తెలియజేశారు.ఈ పర్యటన ద్వారా విద్యార్థులకు వ్యవసాయ రంగంపై ఆసక్తి పెరిగి,ప్రాక్టికల్ నాలెడ్జ్ లభించిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# చేగూర్ నూతన సర్పంచ్ మంకాల శ్రీశైలం,ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్,వార్డు సభ్యుల ను ఘనంగా సన్మానం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మంకాల శ్రీశైలంతో పాటు ఉపసర్పంచ్ ఆవుల శివ శంకర్, తొమ్మిది వార్డుల సభ్యులు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమం ఉమ్మడి కొత్తూరు మండలం మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,నందిగామ మండలం మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి,మౌలిక వసతులు,ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించగా,చేగూర్ గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల శివ శంకర్‌తో పాటు వార్డు సభ్యులు మాన్క స్వాతి సురేష్ యాదవ్,కావలి అర్చన భీమయ్య యాదవ్, మంచనపల్లి భాస్కర్ గౌడ్,సోలిపేట విఘ్నేశ్వరి శ్రీను గౌడ్, మహమ్మద్ ఖలీద్, పబ్బె పూజిత ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, బీరెడ్డి రాయపు రెడ్డి పాల్గొన్నారు.అలాగే ఏసీఎస్ డైరెక్టర్ సియెట్ మర్రెడ్డి,మాజీ ఎంపీటీసీ దేపల్లి కుమార్,ఎలికట్టే కృష్ణయ్య,పబ్బె నరేందర్,దరూర్ సతీష్ పటేల్,మంచనపల్లి అంజం,రాజు రెడ్డి,మహమ్మద్ అజ్గర్,మాన్కసురేష్,కావలి భీమయ్య, పబ్బె ప్రవీణ్ తదితరులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### టిపిసిసి అధ్యక్షులు ఎఐసిసి ఇన్చార్జ్ ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ నేతల నిరసన కార్యక్రమం..

## పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** టీపీసీసీ అధ్యక్షులుబొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అలాగే ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బిజెపి ప్రభుత్వం సోనియా గాంధీ అలాగే రాహుల్ గాంధీ పై మోపిన అపనిందనలకు వ్యతిరేకంగా టీపీసీసీ అధ్యక్షులు,ఏఐసీసీ ఇంచార్జ్ ల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,శ్రేణులతో కలిసి పాల్గొనడం జరిగింది..

# ఎన్ఆర్ఐ కాలనీ అభివృద్ధిపై సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కి వినతి పత్రం..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ ఎన్నారై కాలనీలో నివసిస్తున్న సుమారు 100 మంది సీనియర్ సిటిజన్స్ సభ్యులతో కూడిన సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు,కాలనీలోని 200,300 ఓపెన్ జిమ్,క్రికెట్ గ్రౌండ్, పిల్లల ఆట సామగ్రి అభివృద్ధి చేయవలసిందిగా కోరుతూ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి సమస్యను సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రావు, సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు హెచ్. జగన్ మోహన్ రావు, జనరల్ సెక్రటరీ కాసర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు శేషు బాబు,కోశాధికారి ఎం. రామారావు,సభ్యులు బాలచంద్రుడు,ఎ. మాధవరావు,జి.దుర్గా ప్రసాద్ రెడ్డి,టి. సత్యనారాయణ,ఆర్. కోటేశ్వరరావు,ఎన్. నాగేశ్వరరావు,పి. ప్రసాద్,జె.రామ్ మోహన్ రావు,ఎం. పున్నా రావు,జి.శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై త్వరలో నిర్ణయం

## మీడియా సమావేశంలో సీఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్,**డిసెంబర్ 18ప్రజావినికిడి,**రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో, ప్రజాస్వామిక బద్ధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని చెప్పారు. రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగ్గా, ప్రజాస్వామిక బద్ధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం, ప్రజలు స్వేచ్ఛగా తీర్పును ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు స్వేచ్ఛగా పనిచేశారని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుట్ట రాజు చేతి మీద

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పచ్చబొట్టు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సామాన్యంగా అభిమానం అందరి మీద పుట్టదు..ఎవరి మీద అయినా పుట్టిందంటే అది అంత త్వరగా చెరిగిపోదు.. ముఖ్యంగా మహా నాయకులు,క్రికెట్ స్టార్లు,సినీ నటులు, రాజకీయ నాయకుల పై ఇలాంటి అభిమానం ఎక్కువగా కనిపిస్తుంది.షాద్ నగర్ విషయానికొస్తే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అభిమానించే వాళ్ళు చాలామంది ఉన్నారు. అలాంటి అభిమానుల్లో



ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామానికి చెందిన గుట్ట రాజు అత్యంత ప్రత్యేకం. ఎమ్మెల్యే కాకముందు నుంచి శంకరన్న అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను విపరీతంగా అభిమానించే ఈ తమ్ముడు తాజాగా శంకరన్న అభిమానాన్ని శాశ్వత రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు.ఎక్కడో కాదు అతని చెయ్యి పై..శంకరన్న చిత్రాన్ని తన చేతి మీద ట్యాటుగా వేసుకొని మరోసారి తన అభిమానాన్ని చాటాడు.దీనిపై ఆయన స్పందిస్తూ శంకరన్న నాయకుడిగా తనకు ఎంతో ఇష్టమని, ఎమ్మెల్యేగా ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ అభిమానం శాశ్వతంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పచ్చబొట్టును పొడిపించుకున్నట్లు ఆయన వివరించారు.

# వికసిత భారత్ లక్ష్యంలో గ్రామాల అభివృద్ధి సర్పంచుల ఆధ్వర్యంలోనే సాధ్యం: రాంచందర్ రావు

## గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులే ప్రజాస్వామ్యానికి పునాది నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి

**ప్రజావినికిడి, (భువనగిరి):**

యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన జిల్లాలోని సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జ్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి సర్పంచుల ఆధ్వర్యంలోనే సాధ్యమవుతుంది. వికసిత భారత్ లక్ష్య సాధనలో గ్రామాలే కేంద్ర బిందువులు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా గ్రామాభివృద్ధికి అనేక నిధులు,పథకాలను అందించింది. భవిష్యత్తులో కూడా అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి మేము సంపూర్ణంగా సహకరిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్,డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ (మాజీ ఎంపీ), కాసం వెంకటేశ్వర్లు,గూడూర్ నారాయణ రెడ్డి, శ్రీనివాస్,పాశం సురేందర్,మల్లేశం, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని గెలిచిన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామస్థాయి ప్రజాప్రతినిధులే ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని పేర్కొంటూ,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గా కల్లోజి రవికుమార్ నియామకం..

### శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హన్మంత్ రెడ్డి



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కి తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పూర్తిస్థాయి అసెంబ్లీ కోఆర్డినేటర్ గా కల్లోజి రవి కుమార్ ని నియమించిన సందర్భంగా గురువారం నియామక పత్రంతో వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా హన్మంత్ రెడ్డిశుభాకాంక్షలు తెలియజేసారు. గతంలో ఓన్లీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ కు ఉన్న వారిని పూర్తిస్థాయి కోఆర్డినేటర్ గా నియమించడం జరిగింది.అనంతరం రవి మాట్లాడుతూ, నమ్మకంతో ఇంత మంచి బాధ్యత ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెరిక శివ , లక్ష్మా రెడ్డి,రషీద్, గణేష్,జలీల్ ఖాన్, కొలన్ జీవన్ రెడ్డి, పాస్టర్లు గోడి శేఖర్, దయానిది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన బూర్గుల వార్డ్ సభ్యులు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పల్లెపోరులో వార్డు సభ్యులుగా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు గ్రామస్థుల ఆశీర్వాదంతో విజయం సాధించారు.ఎన్నికల వేళా గ్రామస్థులకు ఇచ్చిన హామీల్లో భాగంగా అధికార పార్టీతోనే అభివృద్ధి పరుగులు పెడుతుందని సంక్షేమ ఫలాలు అందించేందుకు తోడ్పాటు దక్కుతుందనే విశ్వాసంతోనే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు బూర్గుల వార్డ్ సభ్యులు..ఇదే క్రమంలో వార్డ్ సభ్యులను కలుసుకున్న ఎమ్మెల్యే ఎన్నికల కురుక్షేత్రంలో విజయం సాధించిన వార్డ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులుగా ఏంతో బాధ్యతయుతంగా మసులుకోవాలని గ్రామస్థులు కట్టబెట్టిన పదవికి వన్నె తెచ్చేల నడుచుకోవాలని పార్టీలు మారుతూ ప్రజల్లో చులకన కాకూడదని తనపై నమ్మకంతో తనను నమ్మివచ్చిన ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అండగా ఉంటానని రబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ,స్థానల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునే దిశగా తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలనీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న గ్యారంటీలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించాలని ఆ దిశగా ప్రతిఒక్క వార్డ్ సభ్యులు కృషి చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కవిత పరుశురాం,సత్యం,మాజీ వార్డ్ సభ్యులు మర్గాని మాధవి రాజు గౌడ్,కాంగ్రెస్ యూత్ ప్రసిడెంట్ రాజు గౌడ్,యాదయ్య,మహిపాల్,కృష్ణ, గిరి,తదితరులు పాల్గొన్నారు.

# సేవతో ప్రజల మనసు గెలుచుకోవాలి

### :షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఎలికట్ట గ్రామ ఉపసర్పంచ్ జి. అభినవ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



**ప్రజావినికిడి(షాద్ నగర్):**ప్రజాప్రతినిధులు పదవిని కాదు, సేవను ముఖ్యంగా భావించి పనిచేసినప్పుడే ప్రజల మనసు గెలుచుకోగలరని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నికైన జి. అభినవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు.గ్రామ స్థాయిలో పారదర్శక పాలన,ప్రజలతో నిరంతర సంబంధం ఉండాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని అన్నారు.ఉపసర్పంచ్ జీ.అభినవ్ మాట్లాడుతూ,తనపై ఉంచిన విశ్వాసాన్ని వృథా చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని ఉపసర్పంచ్‌ను అభినందించారు.

# తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల

హైదరాబాద్**డిసెంబర్ 18ప్రజావినికిడి,**)తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థుల ఫలితాలు గురువారం విడుదల య్యాయి. సెలక్షన్ లిస్ట్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. గ్రూప్-3కి 1,370 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో జరిగిన గ్రూప్-3 పరీక్ష జరిగిన విషయం తెలిసిందే. జూనియర్ అసిస్టెంట్, ఎల్‌డి స్టెనో, టైపిస్ట్, జూనియర్ స్టెనోగ్రాఫర్ తదితర పోస్టులను భర్తీ చేసేందుకు నిర్వహించిన పరీక్షకు సుమారు 2.5 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు.గ్రూప్ 3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచింది. కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల తుది తీర్పుకు లోబడి ఈ ఫలితాల ఎంపిక ఉంటుందని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఒక్క ఖాళీని ప్రస్తుతం విత్‌హెల్డ్ లో ఉంచింది కమిషన్. తప్పుడు వివరాలు సమర్పించినట్లు తేలితే ఎంపికను రద్దు చేస్తామని కమిషన్ హెచ్చరించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే.

# స్వతంత్ర హక్కులను కాదనడానికి మీరు ఎవరు.?

### భారత జాతీయ మహిళా సమాఖ్య..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** భారత జాతీయ మహిళా మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం..బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఒక ముస్లిం మహిళ హిజాబ్ లాగడం ను వ్యతిరేకిస్తున్నాంస్వతంత్ర భారతదేశంలో అన్ని కుల మతాల వారికి స్వచ్ఛందంగా స్వేచ్ఛగా సమానత్వంతో ఉండే అధికారం రాజ్యాంగం ఇచ్చింది దానిని కాదనడానికి వీరు ఎవరు ఒక్క ముఖ్యమంత్రి అయ్యుండి ఒక ముస్లిం డాక్టర్ నుశ్రాత్ పర్వీన్ సోమవారం రోజు జరిగిన ఆయుర్వేదిక్ యునానిక్ డాక్టర్ల పత్రాలు అందజేసే ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా డాక్టర్ పర్వీన్ హిజాబ్ను లాగిన నితీష్ కుమార్ మీరు ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు రాజ్యాంగాన్ని కాపాడుతానని చెప్పిన, మీరు,రాజ్యాంగ ఉల్లంఘన చేశారు. కాబట్టి,చట్టపరమైన చర్య తీసుకోవాలని అట్లాగే,ఇలాంటి వారి పైన కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఇలాంటి వారిని బర్తరఫ్ చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య గా కోరుతున్నాము,బీహార్ అలాగే దేశ ప్రజలకు మహిళకు ఎలాంటి సంకేతాన్ని ఇస్తున్నారు. వీటిని ఖండిస్తున్న భారత జాతీయ మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పై మీద భారతదేశంలో స్త్రీలు గౌరవించబడతారు. పూజింపబడుతారు ఎవ్వరి మతానుసారం గా వారికి ఇష్టంగా బ్రతికే హక్కు అందరికీ ఉంది,స్వతంత్రం హక్కులను కాదనడాన్ని మీరెవరు ఒక మహిళ అనుమతి లేకుండా మీరు ఆమె హిజాబ్ను ముట్టుకోవడమే తప్పు లాగడము ఇంకా తప్పు దీనిని భారత జాతీయ మహిళా సమాఖ్య మేము ఖండిస్తున్నాము.ఈ కార్యక్రమంలో సరూర్నగర్ మండల కార్యదర్శి వికమల, సీతమ్మ,విజయ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ధర్నా కార్యక్రమం..





**ప్రజావినికిడి,(శంషా బాద్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో కాంగ్రెస్ పార్టీ అధినేతలు శ్రీమతి సోనియా గాంధీని, రాహుల్ గాంధీని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ పూర్వకంగానే తప్పుడు కేసులు పెట్టారని అన్నారు. నిన్న కోర్టు ఇచ్చిన తీర్పు బీజేపీకి చెంప పెట్టు అని అన్నారు. ఆధారాలు లేని కేసుతో కాలయాపన చేసి కాంగ్రెస్ పార్టీని ప్రజల నుండి దూరం చేసే కుట్ర బీజేపీ పార్టీ చేసిందని అందుకు న్యాయం ఎప్పుడైన, ఎక్కడైనా గెలుస్తుంది అని కోర్టు ద్వారానే నిరూపణ జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు, టీయూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,రాష్ట్ర రోడ్లు డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,ఐఎన్ టియూసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ తీగల అనితా రెడ్డి,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆ పదిమందిని బిఆర్ఎస్ ఆహ్వానించాలి !

**డిసెంబర్ 18ప్రజావినికిడి,**
ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు. ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడింది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్టు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు



(భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు
బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్ఎస్ నైతికంగా కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

# రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేలా దిశానిర్దేశం

## రెండ్రోజులు కలెక్టర్ల సదస్సులో సిఎం సూచనలు -సమావేశ వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతి, **డిసెంబర్ 18ప్రజావినికిడి,**
రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారని సమాచారశాఖ మంత్రి మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ప్రజల్లోకి ప్రభుత్వ నిర్ణయాలను తీసుకుని వెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసకున్నట్టు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా రెండు రోజుల కలెక్టర్ల సమావేశం జరిగిందని మంత్రి వెల్లడించారు. కలెక్టర్ల మధ్య అభివృద్ధి, సంక్షేమంలో పోటీ తత్వాన్ని పెంపొందించేలా సమావేశాల్లో చర్చలు జరిగాయన్నారు. ప్రజలకు వేగంగా సుపరిపాలన అందించేలా, పలు సమస్యల పరిష్కారించేలా సమావేశం జరిగిందన్నారు. 18 నెలలల్లో రాష్ట్రం సాధించిన ప్రగతి, సంక్షేమం, అభివృద్ధిపై చర్చ జరిపినట్లు తెలిపారు. విద్యాసంస్థల్లో అమలుచేసే ముస్తాబు కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో అమలుచేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పిల్లల భవిష్యత్తు కోసం



ప్రత్యేకంగా కోచింగ్ ఇవ్వాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. పీజీఆర్ఎస్‌లో లక్షల సంఖ్యలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారన్న మంత్రి... ఆర్థికేతర సమస్యలన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. నిర్దిష్ట కాల పరిమితిలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని సీఎం గట్టిగా ఆదేశించారని తెలిపారు. రీసర్వే, 22ఏ, పాస్ బుక్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో తమకు దక్కని భూములను 22ఏలో చేర్చి ప్రజలను ఇబ్బందులు పెట్టారని, లింక్ డాక్యుమెంట్లు అంటూ ఇబ్బంది పెట్టకుండా అందుబాటులో ఉన్న డాక్యుమెంట్లతో సమస్య పరిష్కరించాలని ఆదేశించినట్లు వివరించారు. వివాదాలు, గొడవలు సృష్టించే వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నేరాల 5.5 శాతం తగ్గాయని సీఎం తెలిపారని, 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని డీజీపీ నివేదించినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని, క్రైం రేట్ ను తగ్గించాలని ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి తెలిపారు. సోషల్ మీడియాలో కించపరిచేవారు, అరాచకాలు చేసేవారిపై ఉక్కుపాదం మోపాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.

------------

# ఏపీలో జనాభా సంక్షోభం.?

## రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచన!


**ఏపీలో వేగంగా పెరుగుతున్న వృద్ధుల జనాభా.. పడిపోయిన సంతానోత్పత్తి రేటు**

**రెండో బిడ్డను కనేవారికి ఫ్రాన్స్, హంగేరీ తరహాలో ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు యోచన**

**సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ కాలేజీల ఏర్పాటు**

**జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీ మార్పు**

**మహిళల ఉపాధి భాగస్వామ్యం పెంచి జీఎస్‌డీపీ వృద్ధికి ప్రణాళికలు**




అమరావతి, **డిసెంబర్ 18ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు (%ఖీ=%) ఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.గురువారం అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు. జాతీయ సగటు 28.4 ఏళ్లతో పోలిస్తే, ఏపీలో సగటు వయసు 32.5 ఏళ్లుగా ఉందని, ఇది రాష్ట్రం వేగంగా వృద్ధాప్యం వైపు వెళ్తోందనడానికి సంకేతమని ఆయన వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5కు పడిపోయిందని, ఇది సాధారణంగా ఉండాల్సిన 2.1 కంటే చాలా తక్కువని తెలిపారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2040 నాటికి రాష్ట్రంలో వృద్ధుల జనాభాపై ఆధారపడే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. తగ్గుతున్న సంతానోత్పత్తి రేటుపై తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణకు పెద్దపీట వేసిన తాము, ఇప్పుడు జనాభాను పెంచేందుకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. "అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యనే ఇప్పుడు మనం ఎదుర్కొంటున్నాం. పనిచేయని వయసు జనాభా పెరుగుతోంది. ఇకపై పిల్లల్ని కనేలా కుటుంబాలను ప్రోత్సహించడంపైనే మన దృష్టి ఉండాలి," అని సౌరభ్ గౌర్ స్పష్టం చేశారు.ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం వినూత్న ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో 'ఫెర్టిలిటీ కాలేజీలు' ఏర్పాటు చేయనున్నట్లు గౌర్ తెలిపారు. వీటి ద్వారా సంతానలేని దంపతులకు ప్రభుత్వ సహాయంతో ఐవీఎఫ్ చికిత్స అందించి, జనాభా సుస్థిరతకు దోహదపడతామన్నారు. దీంతో పాటు మహిళల ఉపాధిని ప్రోత్సహించేందుకు కార్యాలయాల్లో తప్పనిసరిగా క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రాలు) ఏర్పాటు చేయడం ద్వారా వారి భాగస్వామ్యాన్ని 31 శాతం నుంచి 59 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనివల్ల రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం మేర పెరిగే అవకాశం ఉందని అంచనా.

# వల్లభనేని వంశీపై మరో కేసు నమోదు

విజయవాడ, **డిసెంబర్ 18ప్రజావినికిడి,**వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊహించని షాక్ తగిలింది. మాచవరం పోలీస్ స్టేషన్‌లో వల్లభనేని వంశీపై గురువారం కేసు నమోదైంది. సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో వంశీపై కేసు నమోదు చేశారు. 2024లో జులైలో తనపై వంశీ ఆయన అనుచరులు దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వంశీతో సహా మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, సత్యవర్ధన్‌ను వంశీ అండ్ కో కిడ్నాప్ చేసి దాడి చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో వల్లభనేని వంశీ జైల్లో ఉండి బెయిల్‌పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే. 2023లో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగింది. అయితే ఈ దాడిలో ప్రధాన సాక్షిగా సత్యవర్ధన్ ఉన్నారు. ఈ ఘటనలో ఆయన ఇచ్చిన ఫిర్యాదే కీలకంగా మారింది. ఈ క్రమంలో సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకే వల్లభనేని వంశీతో పాటు ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. 2024 జులైలో తనపై వంశీ అండ్ కో దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో సత్యవర్ధన్ తెలిపారు. దీంతో వంశీతో పాటు మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్‌లు

## గంట్యాడ దర్బార్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, **డిసెంబర్ 18ప్రజావినికిడి,** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరం జిల్లాలోని గంట్యాడ మండలంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా దర్బార్‌లో సామాన్య ప్రజల నుంచి వస్తున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అన్నారు. అధికార యంత్రాంగం సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ప్రజల దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహించటం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి 124 అర్జీలు వచ్చాయన్నారు. రెవిన్యూ, విద్యుత్, పెన్షన్లు, ఉపాధి అవకాశాల గురించిన అర్జీలు ప్రజలు సమర్పించినట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపి వాటికి పరిష్కారం చూపాలన్నారు.ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు కార్యాలయ సిబ్బంది సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం కేసు

## జోగి బ్రదర్స్‌కు దక్కని ఊరట



అమరావతి, **డిసెంబర్ 18ప్రజావినికిడి,**నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు ఊరట లభించలేదు. అద్దేపల్లి బ్రదర్స్, జోగి బ్రదర్స్ బెయిల్ పిటిషన్లను ఎక్సైజ్ కోర్టు గురువారం డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఏడుగురు నిందితులు.. బాదల్ దాస్ (ఎ7), ప్రదీప్ దాస్ ( ఎ8), కళ్యాణ్ ( ఎ12), రవి (ఎ4), శ్రీనివాస్ తిరుమలశెట్టి (ఎ13), శ్రీనివాస్ రెడ్డి (ఎ11), సతీష్ (ఎ17) లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి శ్రీరాములు, అద్దేపల్లి జనార్దన్ రావు (ఎ1)తోపాటు ఆయన సోదరుడు అద్దేపల్లి జగన్మోహన్ రావు (ఎ2)తోపాటు ఈ కేసులో ప్రమేయం ఉన్న నిందితులు నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. బెయిల్ కోసం వీరు ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై గురువారం విచారణ జరిపిన కోర్టు ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఈ నలుగురికి తప్పించి.. మిగిలిన ఏడుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఈ నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి బ్రదర్స్‌కు జోగి బ్రదర్స్ అండగా ఉండి ప్రోత్సహించినట్లు కోర్టుకు ఆధారాలను ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇప్పటికే అందజేశారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ కోర్టు ఈ నలుగురి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నలుగురికి ఈ రోజుతో రిమాండ్ ముగియనుంది. దాంతో వర్చువల్‌గా న్యాయమూర్తి ముందు పోలీసులు వీరిని హాజరుపరిచారు. డిసెంబర్ 31వ తేదీ వరకు వారి రిమాండ్‌ను పొడిగిస్తూ.. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. అయితే తమను నెల్లూరు కోర్టు నుంచి విజయవాడ కోర్టుకు మార్చాలంటూ వీరు కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మధ్యాహ్నం విచారిస్తామని ఎక్సైజ్ కోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపి కోర్టు తన నిర్ణయాన్ని వెలువరించే అవకాశం ఉంది.

# మరింత లాభాల బాటలో షారూఖ్



భారతదేశంలో క్రికెట్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, అది ఒక భారీ వ్యాపారం. ఈ వ్యాపారంలో అత్యంత విజయవంతమైన యజమానులలో షారూఖ్ ఖాన్ ఒకరు. కేవలం సినిమాల ద్వారానే కాకుండా, ఐపీఎల్ ఫ్రాంచైజీ కేకేఆర్ ద్వారా కూడా ఆయన కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తున్నారు.ఒక ఐపీఎల్ జట్టుకు ఆదాయం ప్రధానంగా మూడు మార్గాల ద్వారా వస్తుంది.టీవీ ప్రసార హక్కులు , సెంట్రల్ స్పాన్సర్‌షిప్ ద్వారా వచ్చే లాభాల్లో కొంత భాగాన్ని బీసీసీఐ అన్ని జట్లకు పంచుతుంది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ , స్పాన్సర్‌షిప్: జట్టు జెర్సీపై ఉండే లోగోలు, ఇతర స్థానిక స్పాన్సర్‌షిప్‌ల ద్వారా భారీ ఆదాయం లభిస్తుంది. టికెట్ అమ్మకాలు, ప్రైజ్ మనీ: మ్యాచ్ టికెట్ల అమ్మకాలు, టోర్నీలో గెలిస్తే వచ్చే ప్రైజ్ మనీ అదనం.లాభాల లెక్కలు (అంచనా):వార్షిక ఆదాయం: ఒక ఐపీఎల్ సీజన్ ద్వారా కేకేఆర్ సుమారు రూ. 250 నుంచి రూ. 270 కోట్ల వరకు ఆదాయాన్ని గడిస్తోంది.ఖర్చులు: ఆటగాళ్ల జీతాలు, జట్టు నిర్వహణ, ప్రయాణ ఖర్చులు వంటి వాటి కోసం సుమారు రూ. 100 కోట్లు ఖర్చు అవుతాయి.నికర లాభం : అన్ని ఖర్చులు పోను, ఒక్కో సీజన్‌కు కేకేఆర్ ఫ్రాంచైజీకి రూ. 150 నుంచి రూ. 170 కోట్ల నికర లాభం వస్తుందని నివేదికలు చెబుతున్నాయి. షారూఖ్ ఖాన్ వ్యక్తిగత వాటా: కేకేఆర్ జట్టులో షారూఖ్ ఖాన్‌కు 55 శాతం వాటా ఉంది (మిగిలిన వాటా జూహీ చావ్లా, ఆమె భర్త జయ్ మెహతా వద్ద ఉంది). ఈ లెక్కన, ఫ్రాంచైజీకి వచ్చే లాభాల్లో షారూఖ్ ఖాన్ వాటా ఒక్క ఏడాదికి సుమారు రూ. 80 కోట్ల వరకు ఉంటుందని అంచనా.పెరుగుతున్న నెట్ వర్త్: కేకేఆర్ జట్టు విలువ, ఐపీఎల్ ప్రాచుర్యం పెరగడం వల్ల షారూఖ్ ఖాన్ ఆస్తి భారీగా పెరిగింది. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ప్రకారం, ఆయన నికర ఆస్తి విలువ సుమారు రూ. 12,490 కోట్లు. గత ఏడాదిలో ఆయన ఆస్తి సుమారు రూ. 5,000 కోట్లు పెరగడం గమనార్హం. ఇందులో కేకేఆర్ సాధించిన విజయాలు (ముఖ్యంగా 2024 ఐపీఎల్ టైటిల్) కీలక పాత్ర పోషించాయి. సినిమాల్లో పరాజయాలు ఎదురైనా, క్రికెట్ రంగంలో ఆయన వేసిన వ్యూహాలు బాక్సాఫీస్ హిట్ల కంటే ఎక్కువ ఫలితాలను ఇస్తున్నాయి. ఐపీఎల్ 2026 కోసం కేకేఆర్ ఇప్పటికే కామెరూన్ గ్రీన్ (రూ. 25.20 కోట్లు) వంటి ఆటగాళ్లను కొనుగోలు చేసి మరింత బలోపేతం అయింది. జట్టు విజయవంతమైతే, షారూఖ్ లాభాల బాట మరిన్ని రికార్డులను సృష్టించడం ఖాయం.

# నార్త్‌లో మ్యాచ్‌లు నిర్వహించొద్దు



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్

ఉత్తర భారతదేశంలో డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు తీవ్ర పొగమంచు సమస్య ఉండటంతో ఆ కాలంలో అక్కడ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించొద్దని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్ బీసీసీఐని కోరారు. ఆ సీజన్‌లో మ్యాచ్‌లు పెడితే అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతారని, ఇది క్రికెట్ ప్రేమికులను మోసం చేసినట్టేనని ఆయన వ్యాఖ్యానించారు.ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో బుధవారం జరగాల్సిన భారత్ - దక్షిణాఫ్రికా మధ్య నాలుగో టీ20 మ్యాచ్ తీవ్ర పొగమంచు కారణంగా టాస్ కూడా వేయకుండానే రద్దుకావడంపై థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎకానా స్టేడియాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో ఆట కొనసాగించడం అసాధ్యమైంది. దీనితో ఉత్తర భారతంలో శీతాకాలంలో మ్యాచ్‌ల షెడ్యూలింగ్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన శశి థరూర్ మాట్లాడుతూ, "డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు ఉత్తర భారతంలోని చాలా ప్రాంతాల్లో పొగమంచు సాధారణమే. ఆ సమయంలో బంతి కూడా కనిపించని పరిస్థితి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో క్రికెట్ మ్యాచ్‌లు ఎలా నిర్వహిస్తారు" అని ఆయన ప్రశ్నించారు. "నిన్న దేశం మొత్తం నిరాశకు గురైంది. భారత్ - దక్షిణాఫ్రికా మ్యాచ్ చూడాలని ఎదురు చూసిన అభిమానులు తీవ్రంగా బాధపడ్డారు. కాబట్టి నా వాదన ఒక్కటే. ఈ కాలంలో మ్యాచ్‌లను దక్షిణ భారతంలో నిర్వహించాలి" అని థరూర్ సూచించారు. "నా నియోజకవర్గమైన తిరువనంతపురంలో అద్భుతమైన స్టేడియం ఉంది. మేమంతా సిద్ధంగా ఉన్నాం. ఇక్కడ వాతావరణ పరిస్థితులు చాలా అనుకూలంగా ఉంటాయి. ఇక్కడికి వచ్చి మ్యాచ్‌లు ఆడండి" అని ఆయన అన్నారు. డిసెంబర్ చివర్లో మహిళల క్రికెట్ జట్టు తిరువనంతపురంలో ఆడబోతోందని గుర్తుచేసిన థరూర్, షెడ్యూలింగ్ చేస్తూ వాతావరణ పరిస్థితులను బీసీసీఐ తప్పకుండా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు."కేరళతో పాటు దక్షిణ భారతంలోని ఇతర ప్రాంతాల్లో ఈ తరహా పొగమంచు సమస్య ఉండదు. కాబట్టి డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు ఉత్తర భారతంలో మ్యాచ్‌లు వద్దు క్రికెట్ అభిమానులను మోసం చేయొద్దు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై బుధవారం రాత్రి సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో కూడా థరూర్ పోస్టు చేశారు. లఖ్‌నవూలో ఏక్యూఐ 411గా ఉండగా, తిరువనంతపురంలో కేవలం 68 మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. "పొగమంచు కారణంగా మ్యాచ్ ప్రారంభించలేకపోయారు. ముందే తిరువనంతపురంలో షెడ్యూల్ చేసి ఉంటే సమస్యే ఉండేది కాదు" అని ఆయన విమర్శించారు. ఇదిలా ఉండగా, పార్లమెంట్‌లో శశి థరూర్‌తో పాటు బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మధ్య ఈ అంశంపై ఆసక్తికర చర్చ జరిగింది. డిసెంబర్ 15 నుంచి జనవరి 15 మధ్య మ్యాచ్‌ల షెడ్యూలింగ్‌పై మరింత జాగ్రత్త అవసరమని శుక్లా అంగీకరించారు. "ఈ కాలంలో తరచూ వాతావరణ సమస్యలు ఎదురవుతున్నాయి. కాబట్టి షెడ్యూలింగ్‌లో ఎక్కువ శ్రద్ధ పెట్టాలి" అని ఆయన తెలిపారు.దీనికి స్పందించిన థరూర్, జనవరిలో జరిగే మ్యాచ్‌లను కేరళకు మార్చాలని సూచించారు. అయితే ఇది కేవలం కేరళకే సంబంధించిన అంశం కాదని శుక్లా స్పష్టం చేశారు. "బీసీసీఐ రొటేషన్ పాలసీ ప్రకారం కేరళకు ఇప్పటికే మ్యాచ్‌లు వస్తున్నాయి" అని ఆయన చెప్పారు. థరూర్ మళ్లీ తన వాదనను కొనసాగించగా, అయితే అన్ని మ్యాచ్‌లను కేరళకే మార్చేస్తామంటూ శుక్లా సరదాగా వ్యాఖ్యానించారు.

# రోల్ బాల్ వరల్డ్ కప్ విజేతగా భారత్!




రోల్ బాల్ వరల్డ్ కప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు విజేతగా నిలిచాయి. దుబాయ్ వేదికగా జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో భారత పురుషుల జట్టు 11-10 తేడాతో, మహిళల జట్టు 3-2 తేడాతో కెన్యా పురుషుల, మహిళల జట్లను ఓడించాయి. ఈ గెలుపుతో ప్రపంచకప్ టైటిల్స్‌ను ముద్దాడాయి.ఆసాంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కెన్యా భారత పురుషుల జట్టుకు గట్టి పోటీనిచ్చింది. ఒక దశలో భారత్ వెనుకంజలో నిలిచినప్పటికీ.. పుంజుకుని ఈ విజయాన్ని కైవసం చేసుకుంది. ఇది భారత పురుషుల జట్టుకు 5వ ప్రపంచకప్ టైటిల్. మహిళలకు మూడో ప్రపంచకప్ టైటిల్. ఈ మెగా ఈవెంట్‌లో భారత్, కెన్యా, పోలాండ్, అర్జెంటీనా, సౌదీ అరేబియా, పాకిస్థాన్ వంటి దేశాలు పాల్గొన్నాయి.2023లో పూణేలో జరిగిన ప్రపంచకప్‌లో కెన్యా చేతిలో ఎదురైన ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఈసారి దుబాయ్ గడ్డపై భారత్ రెండు విభాగాల్లోనూ క్లీన్ స్వీప్ చేసింది. భారత మూలాలున్న ఈ క్రీడలో మన జట్లు ప్రపంచ స్థాయి ఆధిపత్యాన్ని చెలాయించాయి. భారత పురుషుల జట్టు విజయంలో రోహన్ దాభాడే, హితేష్ సింగ్, యష్ రాశియా, హర్షల్ ఘుగే కీలక పాత్ర పోషించాడు.రోలా బాల్ అనేది భారత్‌లో పుట్టి వినూత్నమైన క్రీడ. సింపుల్‌గా చెప్పాలంటే.. బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, రోలర్ స్కేటింగ్ కలిసిన ఆట. ఈ క్రీడలో ఆటగాళ్ళు రోలర్ స్కేట్స్ ధరించి, బంతిని డ్రిబ్లింగ్ చేస్తూ ఎదుటి జట్టు గోల్ పోస్ట్‌లోకి పంపాలి. ప్రతి జట్టులో 12 మంది ఆటగాళ్ళు ఉంటారు. కానీ మైదానంలో ఒకేసారి 6 మంది మాత్రమే ఆడతారు. ఇందులో ఒక గోల్ కీపర్ ఉంటాడు.ఆటగాళ్ళు స్కేటింగ్ చేస్తూ బంతిని చేత్తో పట్టుకుని బాస్కెట్ బాల్ తరహాలో డ్రిబ్లింగ్ చేయాలి. బంతిని ఒక చేత్తో లేదా రెండు చేతులతో పాస్ చేయవచ్చు. కానీ గోల్ వేసేటప్పుడు మాత్రం ఒక చేయి మాత్రమే ఉపయోగించాలి. నిర్ణీత సమయంలో ఏ జట్టు ఎక్కువ గోల్స్ చేస్తే ఆ జట్టు విజేతగా నిలుస్తుంది. భారత్‌లో పుట్టిన ఈ క్రీడను ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 50కి పైగా దేశాల్లో ఆడుతున్నారు.

# ఆపరేషన్ ఐపీఎల్..

ఈ ఏడాది పాకిస్థాన్‌కు వరుసగా దెబ్బ మీద దెబ్బ తగులుతున్నాయి. పెహల్గామ్ ఘటన తర్వాత ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌ని భారత్ వణికించింది. అదే రీతిలో అటు మహిళలు, పురుషుల క్రికెట్‌లో కూడా పాకిస్థాన్‌పై టీమ్ఇండియా ఆధిపత్యం చలాయించింది. ఇప్పుడు మరోసారి పాకిస్థాన్‌కు మరో గట్టి దెబ్బ తగిలింది. అది బీసీసీఐ నిర్వహించే ఐపీఎల్ రూపంలో. మంగళవారం అనగా డిసెంబరు 16న జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలం ఇప్పుడు పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)ను చిక్కుల్లోకి నెట్టేసింది. వచ్చే ఏడాది ఒకే సమయంలో అనగా మార్చి 2026లో ఈ రెండు లీగ్‌లు ప్రారంభం కానున్నాయి. అయితే గతంలో పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ప్రాతినిధ్యం వహించిన 11 మంది విదేశీ ఆటగాళ్లను ఇప్పుడు ఐపీఎల్ ఎగరేసుకుపోయింది. దీని ఫలితంగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు సుమారు రూ.27.3 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ వేదికగా జరుగుతోన్న సూపర్ లీగ్‌లోని వివిధ జట్ల తరఫున ఆడుతున్న 11 మంది కీలక ఆటగాళ్లను ఐపీఎల్ యాజమాన్యాలు నిన్న జరిగిన వేలంలో భారీ ధరలకు దక్కించుకున్నాయి. ఇందులో 10 మందిని వేలంలో కొనగా, మిచెల్ ఓవెన్‌ను పంజాబ్ కింగ్స్ ముందే రిటైన్ చేసుకుంది. నివేదికల ప్రకారం.. ఐపీఎల్, పీఎస్-ఎల్ రెండు సీజన్లు కూడా వచ్చే ఏడాది మార్చి 26 నుండే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఒకే సమయంలో రెండు లీగ్‌లు పోటీ పడితే, ఆటగాళ్లు సహజంగానే ఆర్థికంగా లాభదాయకమైన, ప్రపంచవ్యాప్తంగా క్రేజ్ ఉన్న ఐపీఎల్‌కే మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఆటగాళ్లు పీఎస్ఎల్‌ను వదిలి ఐపీఎల్‌ను ఎంచుకోవడం వల్ల పాకిస్తాన్ లీగ్ తన కళను కోల్పోయే ప్రమాదం ఉంది. ఇది పీఎస్ఎల్ నిర్వాహకులకు పెద్ద తలనొప్పిగా మారింది. దీంతో పీఎస్ఎల్ నిర్వాహకులు దిద్దుబాటు చర్యలు మొదలుపెడుతున్నట్లు సమాచారం. పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు చెందిన క్వెట్టా గ్లాడియే టర్స్, ఇస్లామాబాద్ యునైటెడ్ వంటి జట్లు తమ ప్రధాన విదేశీ ఆటగాళ్లను కోల్పోవడం వల్ల ఆ జట్లు భారీగా బలహీనపడ్డాయి. ఇప్పుడు ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కొత్త ఆటగాళ్లను వెతుక్కోవడం పీఎస్ఎల్ ఫ్రాంచైజీలకు పెద్ద సవాలుగా మారింది.





# మెక్‌గ్రాత్ రికార్డును బద్దలుకొట్టిన నాథన్ లియాన్

అస్ట్రేలియా స్పిన్ మాంత్రికుడు నాథన్ లైయన్ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. అడిలైడ్ ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో యాషెస్ టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన లైయన్, ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి గ్లెన్ మెక్‌గ్రాత్ (563 వికెట్లు) రికార్డును తుడిచిపెట్టేశాడు. ఈ మ్యాచ్‌కు ముందు లైయన్ 562 వికెట్లతో ఉన్నాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో మొదట ఓలీ పోప్‌ను అవుట్ చేసి మెక్‌గ్రాత్ రికార్డును సమం చేశాడు. అదే ఓవర్ చివరి బంతికి బెన్ డకెట్‌ను క్లీన్ బౌల్డ్ చేసి 564వ వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా ఆస్ట్రేలియా తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా అవతరించాడు.ఆస్ట్రేలియా తరపున షేన్ వార్న్ (708 వికెట్లు) అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు లైయన్ రెండో స్థానానికి చేరుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో లైయన్ ప్రస్తుతం ఆరో స్థానంలో ఉన్నాడు. గ్లెన్ మెక్‌గ్రాత్ తన 14 సంవత్సరాల టెస్ట్ కెరీర్‌లో 124 మ్యాచ్‌లు ఆడి, 563 వికెట్లు పడగొట్టాడు. ఈ కాలంలో, అతను 29 ఐదు వికెట్లు, మూడుసార్లు పది వికెట్లు పడగొట్టాడు. మెక్‌గ్రాత్ చివరి టెస్ట్ తర్వాత పద్దెనిమిది సంవత్సరాల తర్వాత, నాథన్ లియాన్ ఇప్పుడు తన టెస్ట్ వికెట్ల సంఖ్యను అధిగమించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన అడిలైడ్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో అతను ఈ ఘనతను సాధించాడు. బెన్ డకెట్‌ను అవుట్ చేయడం ద్వారా లియాన్ తన 564వ టెస్ట్ వికెట్‌ను తీసుకున్నాడు. లియాన్ తన 141 టెస్ట్‌లలో 261వ ఇన్నింగ్స్‌లో మెక్‌గ్రాత్‌ను అధిగమించాడు.విశేషమేమిటంటే, లైయన్ తన క్రికెట్ కెరీర్ ప్రారంభానికి ముందు అడిలైడ్ ఓవల్ మైదానంలోనే పిచ్ క్యూరేటర్‌గా పనిచేశాడు. ఇప్పుడు అదే మైదానంలో ఆస్ట్రేలియా దిగ్గజం రికార్డును అధిగమించడం ఒక సినిమా లెవల్ ట్విస్ట్ అని క్రికెట్ అభిమానులు కొనియాడుతున్నారు. లైయన్ తన రికార్డును బద్దలు కొట్టిన సమయంలో గ్లెన్ మెక్‌గ్రాత్ కామెంట్రీ బాక్స్‌లో ఉన్నాడు. తన రికార్డు పోయిందని సరదాగా నటిస్తూ, పక్కనే ఉన్న కుర్చీని విసిరేయబోతున్నట్లు మెక్‌గ్రాత్ ఇచ్చిన రియాక్షన్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. తన రికార్డును ఒక స్పిన్నర్ అధిగమించడంపై ఆయన చిరునవ్వుతో హర్షం వ్యక్తం చేశారు. 38 ఏళ్ల వయసులోనూ లైయన్ పట్టుదల చూస్తుంటే, ఆయన మరిన్ని రికార్డులను సృష్టించడం ఖాయమనిపిస్తోంది.



# తెల్లని దుస్తుల్లో మెరిసిపోతున్న స్మృతి మంధాన

భారత మహిళా స్టార్ క్రికెటర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సోషల్ మీడియాలో తన తాజా ఫోటోలతో సందడి చేస్తోంది. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్మృతి మంధాన.. తెల్లటి వన్-పీస్ డ్రెస్‌లో ఎంతో అందంగా కనిపించింది. బుగ్గపై డింపుల్, ముఖంలో చిరునవ్వుతో ఉన్న ఆమె ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.గత నెలలో స్మృతి మంధాన వ్యక్తిగత జీవితంలో కొన్ని ఒడిదుడుకలు ఎదురైన విషయం తెలిసిందే. పలాష్ ముచ్చల్‌తో వివాహం రద్దయిందని స్వయంగా స్మృతి మంధాన సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ వార్త అభిమానులను కొంత ఆందోళనకు గురిచేసింది. అయితే కష్టకాలం నుంచి ఆమె వేగంగా కోలుకుంటోంది. "క్రికెట్టే నా సర్వస్వం, నా మొదటి ప్రేమ" అని ఆమె ఇటీవల పేర్కొంది. తాజా ఫోటోల్లో ఆమె ఉత్సాహంగా ఉండటం చూసి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.క్రికెట్ మైదానంలో స్మృతి మంధాన సందడి మళ్లీ మొదలుకానుంది. డిసెంబర్ 21 నుండి భారత్, శ్రీలంక జట్ల మధ్య 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో స్మృతి కీలక పాత్ర పోషించనుంది. జనవరి 9 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. ఇందులో స్మృతి మంధాన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు సారథ్యం వహించనుంది.మహిళల ప్రీమియర్ లీగ్ మొదటి మ్యాచ్‌లోనే ఆసక్తికర పోరు జరగనుంది. జనవరి 9న యల్ ఛాలెంజర్స్ బెంగళూరు(స్మృతి మంధాన), ఇండియన్స్ (హర్మన్‌ప్రీత్ కౌర్) జట్లు తలపడనున్నాయి. టీమిండియా కెప్టెన్, స్ కెప్టెన్ తలపడనుండటంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.



# రవితేజ మూవీకి
# చిరు వాయిస్ ఓవర్



మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేట్రికల్ రిలీజ్ తర్వాత జీ5 ఓటీటీ ఎ÷–లాట్‌ఫామ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుండగా, శాటిలైట్ ప్రసారాన్ని జీ తెలుగు మరియు జీ సినిమా ఛానల్స్ నిర్వహించనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే భీమ్స్ మ్యూజిక్‌పై ఉన్న క్రేజ్‌కు తోడు రవితేజ ఎనర్జీ, కిశోర్ తిరుమల కథనం కలిసి ఈ సినిమాను హిట్ ట్రాక్‌లో నిలబెడతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సిద్ధమవుతోందని, రిలీజ్ దగ్గరపడే కొద్దీ ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# హద్దుమీరిన అభిమానం
## నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం

కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.



# ఏఐ మార్ఫింగ్ ఫొటోలపై మండిపడ్డ నటి నివేదా థామస్

ప్రముఖ నటి నివేదా థామస్ తన ఫొటోలను కొందరు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో అసభ్యకరంగా ప్రచారం చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చట్టవిరుద్ధమని, తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని పేర్కొంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. ఇటీవల నివేదా థామస్ క్రీమ్ కలర్ చీరలో ఉన్న ఒక అందమైన ఫొటోను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఫొటో వైరల్ అవ్వగా, కొందరు ఆకతాయిలు దానిని ఏఐ సాయంతో అసభ్యకరంగా మార్చి ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ చేయడం ప్రారంభించారు. ఈ విషయం ఆమె దృష్టికి రావడంతో తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా నివేదా తన ప్రకటనలో, "నా అనుమతి లేకుండా నా ఫొటోను ఏఐ సాయంతో మార్చి సర్క్యులేట్ చేస్తున్న విషయం నా దృష్టికి వచ్చింది. ఇది చాలా బాధాకరం. ఆమోదయోగ్యం కాదు, చట్టవిరుద్ధం కూడా. ఇది నా వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే" అని పేర్కొన్నారు. "ఈ విషయాన్ని నేను తీవ్రంగా పరిగణిస్తున్నాను. అజ్ఞాత ఖాతాల ద్వారా ఇలాంటివి చేస్తున్న వారు వెంటనే ఆ కంటెంట్‌ను తొలగించాలి. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవు. ఇటువంటి వాటిని ఎవరూ షేర్ చేయవద్దు, ప్రోత్సహించవద్దు" అని ఆమె విజ్ఞప్తి చేశారు. 'జెంటిల్మన్', 'నిన్ను కోరి', 'జై లవకుశ', 'వకీల్ సాబ్' వంటి విజయవంతమైన చిత్రాలతో నివేదా థామస్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలు.

# ఓహ్..రాజు మాస్టర్
# విలనయ్యాడు..


**షాద్ నగర్ కొరియోగ్రాఫర్ కోనేటి రాజు సినిమా అవకాశం..**

**డాన్స్ మాస్టర్ గా 6 పాటలు..**

**ఓహ్ సినిమాలో విలన్ గా కీలక పాత్ర..**

**ఇంతింతై ఎదిగిన రాజు మాస్టర్..**

**సినీ రంగంలోకి షాద్ నగర్ కిరణం**




ఓహ్..రాజు మాస్టర్ విలన్ అయ్యాడు.. కంగారు పడకండి.. నిజజీవితంలో కాదు.. సినీ రంగం లో.. సత్యనారాయణ ఏకారి దర్శక నిర్మాతగా రూపొందుతున్న ఓహ్..అనే చిత్రంలో రాజు మాస్టర్ కి ఆరు పాటలకు కొరియోగ్రఫీ చేసే అవకాశంతో పాటు,సినిమాలో విలన్ గా తెరమీద సత్తా చాటే అవకాశం కూడా లభించింది. షాద్ నగర్ పట్టణానికి చెందిన ఓ కళాకారుడికి ఇలాంటి అరుదైన అవకాశం రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.ఓహ్ సినిమా రేపు రాష్ట్రవ్యాప్తంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల కాబోతుంది. రఘురాం కథ, కథనం,మాటలు నవనీత్ చారి సంగీతం, వర్షశ్రీ పాటలతో రూపొందుతున్న ఈ చిత్రం అత్యంత ఆసక్తికరంగా రూపొందిస్తున్నారు.ఈ చిత్రం ద్వారా రాజు మాస్టర్ సూపర్ హిట్ అందుకని మరింత ఉన్నందుకు వెళ్లాలని ఆయన శిష్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆశిస్తున్నారు.

### ఇంతింతై ఎదిగిన రాజు..

షాద్ నగర్ పట్టణానికి చెందిన కోనేటి రాజు నిరుపేద కుటుంబం నుంచి వచ్చి నృత్యం నేర్చుకొని నృత్య రంగంలోనే ఇంతింతై ఎదిగాడు.షాద్ నగర్ పట్టణంలో డ్యాన్స్ అకాడమీ ని ఏర్పాటు చేసి ఎంతోమంది పిల్లలకు నృత్యంలో శిక్షణ ఇచ్చాడు.ఇతని దగ్గర నృత్యం నేర్చుకున్న చిన్నారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు పొందారు.అనంతరం సినీరంగంపై దృష్టి పెట్టిన కోనేటి రాజు ఈటీవీలో వచ్చే శ్రీదేవి డ్రామా కంపెనీలో పలు నృత్యాలకు కొరియోగ్రఫీ చేసి గుర్తింపు పొందారు. క్రమ క్రమంగా సినిమాల వైపు అడుగు వేసి ఇప్పటికి తాను అనుకున్న లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో చేరుకున్నారు.ఇతనికి మంచి భవిష్యత్తు ఉండాలని,షాద్ నగర్ కీర్తిని ప్రపంచానికి చాటాలని కోరుకుంటూ శుభాకాంక్షలు చెబుతోంది.
"హలో షాద్ నగర్"..

## నాకు మరో ట్యాగ్ వద్దు... అమ్మానాన్న ఇచ్చిన ట్యాగ్ చాలు: అడివి శేష్



హీరోలు తమ పేరు ముందు బిరుదులు, ట్యాగ్‌లు పెట్టుకోవడం సాధారణం. కానీ, యువ కథానాయకుడు అడివి శేష్ మాత్రం అందుకు భిన్నం. తన పేరుకు ముందు ఎలాంటి ట్యాగ్ పెట్టుకోకపోవడానికి గల కారణాన్ని ఆయన తాజాగా వెల్లడించారు. "మా అమ్మానాన్న నాకు చిన్నప్పుడే 'అడివి శేష్' అనే ట్యాగ్ ఇచ్చారు. అందుకే మరో ట్యాగ్ వద్దు అనుకున్నా. ఏదో ఒక ట్యాగ్ పెట్టుకుని, పీఆర్ వాళ్లతో లోగోలు చేయించుకోవడం నాకు నచ్చదు. తరతరాలు గుర్తుండిపోయే సినిమాలు తీసి ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించడమే నాకు ఇష్టం" అని ఆయన స్పష్టం చేశారు.అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ యాక్షన్ చిత్రం 'డెకాయిట్'. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ, 'డెకాయిట్' చిత్రానికి మృణాల్ ఠాకూర్ ప్రత్యేక ఆకర్షణ అని తెలిపారు. సినిమాల మధ్య గ్యాప్ ఎందుకు వస్తుందన్న ప్రశ్నకు.. "ఒక చిన్న టీజర్ కోసమే గంటల తరబడి కష్టపడ్డాం. నాణ్యమైన సినిమాను ప్రేక్షకులకు అందించాలనేదే నా ఉద్దేశం. అందుకే ఆలస్యమైనా ఫర్వాలేదు" అని వివరించారు.'డెకాయిట్' చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ఉగాదికి విడుదల కానుందని తెలిపారు. అలాగే, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'గూఢచారి 2' కూడా వచ్చే ఏడాదే మరో పండగకు వస్తుందని ప్రకటించారు. పెద్ద సినిమాల మధ్య విడుదల చేయడంపై నిర్మాత సుప్రియ మాట్లాడుతూ.. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తారని, సినిమా విజయంపై నమ్మకం ఉందని అన్నారు. గతంలో అగ్ర హీరోల సినిమాల మధ్యే 'మేజర్' విడుదలై ఘన విజయం సాధించిందని అడివి శేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## రెండు ఓటిటిల్లోకి సంతాన ప్రాప్తిరస్తు




ప్రేమ, కెరీర్, రిలేషన్‌షిప్స్ మాత్రమే కాదు, ఈతరం చెప్పలేనంత సున్నితమైన సమస్యలతో కూడా సంఘర్షణ పడుతోంది. అందులో ఒకటి సంతాన లేమి. బయటికి మాట్లాడాలంటే సంకోచం, లోపల వేల సందేహాలు, వందల ఒత్తిడులు. అలాంటి సున్నితమైన విషయాన్ని కథగా మలచుకున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పడి ఇదే చిత్రం తాజాగా రెండు ఓటీటీల్లో విడుదల కానుంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'జియో హాట్‌స్టార్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చైతన్య (విక్రాంత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి) ను చూసి ప్రేమలో పడతాడు. ఇద్దరూ దగ్గరౌతారు. కల్యాణి తండ్రి ఈశ్వరరావు (మురళీధర్ గౌడ్) వీరి ప్రేమని వ్యతిరేకించడంతో ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకుంటారు. త్వరగా బిడ్డని కనేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తాడు చైతు. కాకపోతే పిల్లల విషయంలో తన ప్రయత్నాలు ఫలించవు. దీంతో ఓ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఆశ్రయిస్తాడు. వైద్య పరీక్షలు చేయించుకోగా చైతన్యకి ఓ సమస్య ఉన్నట్లు బయట పడుతుంది. తర్వాత ఏం జరిగింది? తన సమస్య కారణంగా చైతన్య ఎలాంటి పరిస్థితులు ఎదురుకున్నాడు? చివరకు చైతన్య, కల్యాణికి పిల్లలు పుట్టారా లేదా ?అనేది మిగతా కథ.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613